సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

కాచిగూడ,మార్చి 27: కేసీఆర్ పేద, బడుగు, బలహీన వర్గ ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపిస్తాయిని బీఆర్ఎస్ నాయకుడు రేశం శ్రీకాంత్‌ముదిరాజ్ అన్నారు. బుధవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎంకేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి పద్మారావుగౌడ్‌ను భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి,నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి, సికింద్రాబాద్ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

టెక్నాలజీపై ఆసక్తి పెంచాలి

డిజిటల్ ఫైనాన్స్-స్థిరమైన అభివృద్ధి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఓయూ ప్రొఫెసర్ చెన్నప్ప

కాచిగూడ,మార్చి 27: డిజిటలైజేషన్ ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఓయూ కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ చెన్నప్ప అన్నారు. బద్రుక కళాశాల కా మర్స్,ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ ఫైనాన్స్-స్థిరమైన అభివృద్ధి అనే అంశంపై బుధవారం జాతీయ సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓయూ ప్రొఫెసర్ చెన్నప్ప మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలపై యువత ఆసక్తి పెంచేందుకు విద్యావేత్తలు కృషి చేయాలని,కొత్త ఆలోచనలతో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉత్పత్తి పెంచుకోవడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింతగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రిజర్వు బ్యాంక్ నోట్ ముద్రన్ మాజీ ఎండీ ఖాజా సుధాకర్, ఫెల్లో కంపనీ కార్యదర్శి సీఎస్ పాల్వాయి విక్రమ్‌రెడ్డి, ఓయూ మాజీ డీన్ ప్రొఫెసర్ కె.వి.చలపతి,నాబార్డ్ వెంకటేశ్వర్‌రావు,సత్యనారాయణ, ప్రొఫెసర్ రంజని, బద్రుక మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సోమేశ్వర్‌రావు,బద్రుక కళాశాల కార్యదర్శి శ్రీకిషన్ బద్రుక,అభిరామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ జానకీరాం, డాక్టర్ వెంకటయ్య పాల్గొన్నారు.

రోడ్డును తవ్వారు..వదిలేశారు

మెహిదీపట్నం మార్చి 27: కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ బాపూనగర్ శివాలయం సమీపంలో జీహెచ్ఎంసీ అధికారులు రోడ్డును తవ్వి పూడ్చకుండా వదిలివేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు పలు మార్లు విన్నవించిన అధికారులు స్పందించడం లేదని స్థానిక బస్తీ నాయకులు భరత్‌రావు తెలిపారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు దృష్టి సారించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

శ్మశాన వాటిక పనుల్లో వేగం పెంచాలి

ముస్లిం శ్మశాన వాటిక పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, మార్చి 27: అంబర్‌పేటలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ముస్లిం శ్మశాన వాటికను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తో కలసి ఆయన అంబర్‌పేట లో ఏర్పాటు చేస్తున్న ముస్లిం శ్మశాన వాటిక ప్రహరీ పనులను పరిశీలించారు. సంబంధిత అధికారులను అడిగి పనుల పురోగతిని ఆయన తెలుసుకున్నారు. వెంటనే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ముస్లిం నాయకులు ఉన్నారు.

విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

చిక్కడపల్లి,మార్చి27: బడుగు బలహీన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు విద్యాహక్కు చట్టం 2009ను సమగ్రవంతంగా అమలుచేయాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విద్యాహక్కు చట్టం సాదనకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డ యాదయ్య మాదిగ, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ, మమా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మత్స్యపాగ నర్సింగరావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం అమలు కావడం లేదన్నారు. విద్యా హక్కు చట్టం అమలు కావడంతోనే ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ పేద ప్రజల పిల్లలందరికీ ఉచితంగా నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిలకర శ్రీనివాస్, బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ, శ్రీనివాస్, ఎల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

పురానాపూల్ మోడ్రన్ గవర్నమెంట్ మెటర్నిటీ వైద్యశాలలో కొత్తగా నియమింపబడ్డ 68 మంది కొత్త నర్సింగ్ ఆఫీసర్‌లకు గులాబీ పూవ్వులను ఇచ్చి సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌లు బుధవారం స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ రంజినీ రెడ్డి పాల్గొన్నారు. -చార్మినార్,మార్చి 27

అంబేద్కర్ కళాశాలలో మెగా జాబ్ మేళా

జాబ్‌డ్రైవ్‌లో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ రిషికాంత్, తదితరులు

చిక్కడపల్లి,మార్చి27: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో ట్రైనింగ్, ప్లేస్మెంట్ ఆధ్వర్యంలో బుధవారం మెగా ప్లేస్మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రిషికాంత్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయని అన్నా రు. కళాశాలలో నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. జీవీకే రిలయన్స్ తదితర కంపెనీల ప్రతినిధులు మెగాడ్రైవ్‌లో సుమారు 250 మంది విద్యార్థుల ప్రతిభను పరీక్షించారని అందులో 70 మంది విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మట్టా శేఖర్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

మెహిదీపట్నం మార్చి 27: చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని, స్వచ్ఛత ఆటోలను సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ సర్కిల్ -13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ అన్నారు. బుధవారం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లో డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, ఏఎంఓహెచ్ డాక్టర్ అనురాధతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో జరుగుతున్న పారిశుధ్య పనులను డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో దావత్ ఏ ఇఫ్తార్ విందు

గృహకల్ప ఆవరణలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీఎన్జీవో నాయకులు

సుల్తాన్‌బజార్,మార్చి 27: టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో నాంపల్లిలోని గృహకల్ప ఆవరణలో దావత్ ఏ ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా రియాజుద్దీన్ రక్షబంధీ,మౌలానా మహమ్మద్ ఖలీముద్దీన్‌లు నమాజ్ ఏమగ్రీబ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ సీఎం, మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఇఫ్తార్ దావత్‌లో ఏ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్,టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్,అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకట్,సభ్యులు కొండల్‌రెడ్డి, శైలజ,టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి ఎస్ విక్రమ్‌కుమార్,అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్,కోశాధికారి జే బాలరాజు,ఉపాధ్యక్షుడు కురాడి శ్రీనివాస్,ఉమర్ ఖాన్,నరేశ్‌కుమార్,సభ్యులు శంకర్,వైదిక్ శస్త్ర,జహంగీర్,అబ్దుల్ వహీద్ పాల్గొన్నారు.

కవాడిగూడ ఆర్ కన్వెన్షన్ హాల్‌లో..

కవాడిగూడ, మార్చి 27: ముస్లిం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం కవాడిగూడలోని ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ముషీరాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గట్ల శ్రీశైలం యాదవ్, గట్ల శ్రీకాంత్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. సాయంత్రం 6-30 గంటలకు ముస్లిం సోదరులు ప్రార్థనలు ముగించుకున్న తరువాత ఇఫ్తార్ విందుకు హాజరై ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్ రావు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నవీన్ యాదవ్, ముషీరాబాద్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పట్నం నాగభూషణం గౌడ్ హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. 12 సంవత్సరాలుగా పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్‌ల అధ్యక్షులు భాస్కర్, జాఫీర్, అభిషేక్, వెంకట్, గోరేబాయ్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను సత్కరిస్తున్న శ్రీశైలం యాదవ్

ఘరానా దొంగ అరెస్ట్,రిమాండ్


పోలీసుల అదుపులో పవన్ తిరుమలేశ్

చిక్కడపల్లి,మార్చి27 : చెడు అలవాట్లకు బానిసగా మారి దొంగతనాలే వృత్తిగా మార్చుకున్న ఓ ఘరానా దొంగను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ రమేశ్, సీఐ సీతయ్యలు వివరాలను తెలిపారు. ఇటీవలే జైలు నుంచి విడుదలైన పాత నేరస్తుడు చాగంటి పవన్ తిరుమలేశ్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించిన ద్విచక్ర వాహనంపై సంచరిస్తుండగా పట్టుకున్నారు. నిందితుడిని విచారించగా అతడి పై వరంగల్, నల్గొండ,హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు, విశాఖపట్నం,ప్రకాశం తదితర నగరాల్లో పలు పోలీస్ స్టేషన్‌లలో 39 కేసులు నమోదయ్యాయని తెలిపారు. గుంటూరు జిల్లాకు చెందిన నిందితుడు మద్యం,గంజాయి వంటి చెడు అలవాట్లకు బానిసై ఖరీదైన బండ్లను దొంగిలించడం , దృష్టి మళ్లింపు నేరాలకు పాల్పడటం అలవాటుగా మార్చుకున్నాడు. అతడి నుంచి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఘరానా దొంగను పట్టుకున్న చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ స్టాఫ్ ను ఏసీపీ రమేశ్ అభినందించారు..

నిబంధనలు పాటించాలి

కాచిగూడ,మార్చి 27: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం బర్కత్‌పుర చమన్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, హెల్మెట్ వాడకం, డ్రైవింగ్ లైసెన్స్, త్రిబుల్ రైడింగ్‌లపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ పోలీసులు సూచించిన ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరుగవని, సకాలంలో పెండింగ్ ఛలాన్లు కట్టి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. కుటుంబసభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దరిచేరవని పేర్కొన్నారు.

లంగర్‌హౌస్‌లో ఫ్లాగ్‌మార్చ్

మెహిదీపట్నం మార్చి 27: లంగర్‌హౌస్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం బాపూనగర్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డి,గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్,గోల్కొండ ,లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు సైదులు,రఘుకుమార్ ఎస్ఐలు,సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పండుగలను ప్రజ లు ప్రశాంతంగా జరుపుకోవాలని డీసీపీఉదయ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

హనుమాన్ ఆలయంలో చోరీ

మెహిదీపట్నం మార్చి 27: దేవాలయం హుండీని వెల్డింగ్ మిషన్‌తో కోసిన దొంగలు అందులో ఉన్న డబ్బులు మొత్తం దోచుకెళ్లిన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఇబ్రహీంబాగ్‌లో వాసవి కాలేజ్ పక్కన హనుమాన్ ఆలయం ఉంది. హుండీని వెల్డింగ్ మిషన్‌తో కోసి డబ్బులు దొంగిలించినట్లు బుధవారం ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు గమనించారు. పోలీసులు వివరాలను సేకరించి అన్ని కో ణాల్లో దర్యాప్తు చేస్తున్నా రు.

ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం తనిఖీ

అంబర్‌పేట, మార్చి 27: జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగంలో నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం ను అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ డా.హేమలత తనిఖీ చేశారు. కాచిగూడలోని వెంకటేశ్వర కమ్యూనిటీహాల్ వద్ద పారిశుధ్య కార్మికులను ఈ విధానం ద్వారా హాజరు ఎలా వేయవచ్చునో పరిశీలించారు.

ముగిసిన రసరంజని నాటకోత్సవాలు

నచికేత నాటకంలో నటిస్తున్న కళాకారులు

రవీంద్రభారతి,మార్చి27: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రసరంజని 31వ వార్షికోత్సవాన్ని బుధవారంతు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కే.వి రమణాచారి(రి.ఐఏఎస్,కళా సాంస్కృతిక బంధు సారిపల్లి కొండల్‌రావు,కామేశ్వరరావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మూడవ రోజు 'నచికేత' నాటకంను ప్రారంభించారు. కామేశ్వరరావు సభా అధ్యక్షత వహించిన కార్యక్రమానికి విచ్చేసిన కె.వి.రమణాచారి మాట్లాడుతూ మూడు రోజులుగా రసరంజని 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. అంతరించిపోతున్నా నాటక రంగంను మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడానికి కళాకారులు ఎంతో కృషిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఆకెళ్ల శివప్రసాద్ రచించిన ,కోట్ల హనుమంతరావు దర్శకత్వం వహించిన నచికేత'నాటకంలో కళాకారులు నటించారు. మోహన్‌సేనాపతి, కామేశ్వరరావు, కోట్ల హనుమంతరావు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్

సుల్తాన్‌బజార్,మార్చి 27: సమాజంలో సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని,వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్ర త్తలు తీసుకుంటూ పోలీసుల సూచనలు పాటించాలని సుల్తాన్‌బజార్ డివిజన్ ఏసీపీ శంకర్ అన్నారు.ఈ మేరకు బుధవారం కోఠిలోని తెలంగా ణ మహిళా విశ్వ విద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఎంబీఏ, ఎ ంఎస్సీ,కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థినులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలను పరిశీలించడంతో పాటు అవగాహన కలిగి జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, ఎస్ ఐలు కిరణ్‌కుమార్, సతీశ్, మధుసూదన్,టీఎంవీ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత...సామాజిక బాధ్యత


డంపింగ్ పాయింట్ వద్ద చెత్త వేయకుండా శుభ్రం చేసి ముగ్గులు వేసిన పారిశుధ్య సిబ్బంది

అంబర్‌పేట, మార్చి 27: డంపింగ్ పాయింట్ల వద్ద చెత్తను పడేయకుండా ఉండేందుకు జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది 'పరిసరాల పరిశుభ్రత...సామాజిక బాధ్య త' అంటూ శుభ్రం చేసి ముగ్గులు వేశారు. పటేల్‌నగర్‌లో ఎస్ఎఫ్ఏ భాస్కర్ ఆధ్వర్యంలో సిబ్బంది శిరీష, స్వప్న, పుష్ప, సుజాత, జ్ఞానేశ్వరి, స్రవంతి, శ్రీనివాస్ తదితరులు ముగ్గులు వేసి అవగాహన కల్పించారు. చెత్తకు మంట..ఆరోగ్యానికి తంట, నాలాలో చెత్తను వేయవద్దు ఇబ్బందులకు గురికావద్దు, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం నేరం, జరిమానా వద్దు..చెత్త డబ్బ ముద్దు అంటూ అవగాహన కల్పించారు.

తల్లీకూతురు అదృశ్యం


అనితా సింగ్


ఆలియా

అబిడ్స్: తల్లీ కూతురు అదృశ్యమైంది. ఇన్‌స్పెక్టర్ మహేశ్ కథనం ప్రకారం.. ధూల్‌పేట బంగ్లాదేశ్ ప్రాంత నివాసి లఖన్ సింగ్‌కు అనితా సింగ్ దంపతులు. వీరికి ముగ్గురి సంతానం. మంగళవారం సాయంత్రం అనితా సింగ్ తన ఆరు నెలల కూతురు ఆలియాతో కలిసి గంగాబౌలిలో ఉన్న నానమ్మ ఇంటికి వెళ్లింది. అర్ధరాత్రి సమయంలో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి పోయింది. బుధవారం ఉదయం అనితా సింగ్ భర్త లఖన్‌సింగ్ భార్యకు టిఫిన్ ఇచ్చేందుకు వెళ్లగా.. ఆమె కనిపించ లేదు. దీంతో ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అనితా సింగ్ సోదరుడు అక్షయ్‌సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ అంబిక కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మెహిదీపట్నం మార్చి27: ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించడానికి,వారి సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు.నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని ఆసిఫ్‌నగర్,ఇందిరానగర్ తదితర ప్రాంతాలలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గౌతం రావు,ఆసిఫ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నబత్ని లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్,అంబేద్కర్,పవన్,ఆనంద్,డివిజన్ అధ్యక్షులు చెన్నబత్ని ముఖేశ్ పాల్గొన్నారు.

భార్యను చంపిన భర్త అరెస్ట్

అబిడ్స్, మార్చి 27: భార్యను కొట్టి హతమార్చిన కేసు ఆలస్యంగా వెలుగులోకి రాగా భర్తను షాహినాయతత్ గంజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఎల్ బాలు చౌహాన్ కథనం ప్రకారం....జుమ్మెరాత్‌బజార్ ప్రాంతంలో నివాసముండే రాకేశ్‌సింగ్ భార్య కామాక్షి డిసెంబర్ మాసంలో గర్భం దాల్చిందని వైద్యుల పరీక్షల్లో తేల్చారు. ఇదిలా ఉండగా డిసెంబర్ 14వ తేదీన రాకేష్‌సింగ్ తన బావమర్దికి ఫోన్ చేసి మీ సోదరి అపస్మారక స్థితిలో పడి ఉందని వెంటనే దవాఖానాకు తరలించాలని చెప్పగా ఆయన జుమ్మెరాత్‌బజార్‌కు చేరుకుని దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు సెక్షన్ 174 కింద కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పోస్ట్‌మార్టం నివేదికలో తలకు బలమైన గాయం ఉన్నట్లు తేలడంతో కేసును మార్చి దర్యాప్తు చేయగా భర్త దాడి చేయడం వలనే కామాక్షి మృతి చెందినట్లు తేలింది. దీంతో నిందితుడు రాకేశ్‌సింగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

యువతి ఆత్మహత్య

కాచిగూడ,మార్చి 27: భర్త విడిచిపెట్టడం, తల్లి చనిపోయిందని, దీంతో రోజువారి జీవనం గడవడం కష్టంగా ఉందని మనస్తాపంతో యువతి వందేభారత్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్‌డి ప్రాంతానికి చెందిన అంబాజీ కూతురు ఉమావతి(27) బుధవారం ఉందానగర్-బుద్వేల్ రైల్వేస్టేషన్‌ల మధ్య వందేభారత్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళలు ఉద్యమించాలి



చిక్కడపల్లి,మార్చి27: వివక్ష, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమతన్వం కోసం మహిళలు ఉద్యమించాలని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుధారాణి పిలుపునిచ్చారు. దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా రాజ్యాంగం, హక్కులు, చట్టాలు, సంక్షేమ పథకాలపై సదస్సును నిర్వహించారు. డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విశ్రాంత జస్టిస్ చంద్రకుమార్, పీడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, రజిత, వెంకట్‌రెడ్డి, మీరా సంఘమిత్ర,రాయదాస్ దీప్తి, డాక్టర్ జిలకర శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేకుండా చూడాలి

రంజాన్ మాసంలో ప్రజలకు సమస్యలు లేకుండా అధికారులు పనిచేయాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం టోలిచౌకిలో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్,జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ,నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. -మెహిదీపట్నం మార్చి 27

బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్

అబిడ్స్, మార్చి 27: బెట్టింగ్ నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్ట్ చేసి అతడి నుంచి 48 వేల రూపాయల నగదుతో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ మహేశ్ కథనం ప్రకారం...మంగళ్‌హాట్ ప్రాంతంలో నివాసముండే బాలకృష్ణ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి జరిపి బాలకృష్ణను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ పతాక ఆవిర్భావ వారోత్సవాలు

ముషీరాబాద్, మార్చి 27: జాతీయ పతాక ఆవిర్భావ వారోత్సవాలు బుధవారం రాంనగర్ గుండులోని పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిత్ర పటానికి ట్రస్టు చైర్‌పర్సన్ కెహెచ్ఎస్ జగదాంబ నివాళులర్పించారు. వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి జీఎన్ కేశవ్ ఘనంగా సత్కరించగా రాజు గౌడ్, శ్యామలరావు, అనుదీప్, శ్రీకాంత్, రాకేశ్, చింటూ పాల్గొన్నారు.